క్లుప్తంగా

మహిళలు స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలి



మగ్గం వర్క్ చూపిస్తున్న మహిళలు

రామగిరి: మహిళలు స్వయం ఉపాధి రంగాలను ఎంచుకుని పురుషులతో సమానంగా రాణించాలని సర్పంచ్ గంట పద్మ సూచించారు. మండలంలోని కల్వచర్లలో సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు తన్నీరు శ్రీదేవి ఆధ్వర్యంలో 35 మంది మహిళలకు 90 రోజుల పాటు మగ్గం వర్క్‌లో శిక్షణ పూర్తి చేయగా శిక్షణ ముగింపు కార్యక్రమంలో సర్పంచ్ పద్మ పాల్గొని మాట్లాడారు. మహిళా సాధికారత, సంక్షేమం, ఆర్థిక ప్రగతి కోసం సింగరేణి సేవా సమితి చేయూతనిస్తుందని, మహిళలను ఆర్థికంగా ప్రోత్సహిస్తుందని ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి, ట్రైనర్ చేతి భాగ్యలక్ష్మి, మహిళలు పాల్గొన్నారు.

మహిళా మోర్చా ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతం



గర్భిణులకు సీమంతం చేస్తున్న లావణ్య

గోదావరిఖనిటౌన్: రాష్ట్ర మహిళా మోర్చా ఆదేశాల మేరకు అంబేడ్కర్ వారోత్సవాల్లో భాగంగా సోమవారం బీజేపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ, బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చ కార్యవర్గ సభ్యురాలు సోమారపు లావణ్య అరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం విఠల్‌నగర్ ఏరియాలో గర్భిణులకు సీమంతం చేశారు. అనంతరం మహిళలతో సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో ఫైవింక్‌లైన్ ఏరియా మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు సుద్దాల శీల, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ పిడుగు కృష్ణ, మహిళా మోర్చా మాజీ అధ్యక్షురాలు కుసుమ, సీనియర్ నాయకురాలు మాతంగి రేణుక, కార్పొరేటర్ దుబాసి లలిత తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఆర్జీ–1 జీఎం



పుష్పగుచ్ఛం అందిస్తున్న జీఎం శ్రీనివాస్

గోదావరిఖని: ఆర్జీ–1 జీఎం చింతల శ్రీనివాస్ సోమవారం కలెక్టర్ సంగీతను కలిశారు. జీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత క్యాంప్ ఆఫీస్‌లో మొదటిసారి మర్యాదపూర్వకంగా కలిసి మొక్క అందజేశారు. జీఎం వెంట ఎస్టేట్ ఆఫీసర్ బాలసుబ్రమణ్యం, ఏరియా సర్వే ఆఫీసర్ ప్రభాకర్, సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, సర్వేయర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఐఎఫ్టీయూ జాతీయ మహాసభలు విజయవంతం చేయాలి

రామగిరి: ఈనెల 16 నుంచి 18 వరక తిరుపతిలో నిర్వహించనున్న భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్టీయూ) జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న కోరారు. సింగరేణి సంస్థ ఆర్జీ–3 పరిధి ఓసీపీ1లో సోమవారం మహాసభల పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. మహాసభల్లో కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.కార్యక్రమంలో ఆసంగం డివిజన్ అధ్యక్షుడు భీమ్రాజ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సుద్దాల మనోజ్, డివిజన్ నాయకులు సత్తి, సదానందం, రాజయ్య, మదనయ్య, తదితరులు పాల్గొన్నారు.

పీఎంకేవీవైౖ దరఖాస్తు గడువు పెంపు

రామగుండం: పట్టణంలోని ప్రభుత్వ ఐటీఐలో ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన (పీఎంకేవీవై) పథకం కింద వృత్తి విద్యా కోర్సుల్లో చేరే దరఖాస్తు గడువు ఈనెల 17వ తేదీకి పెంచినట్లు ప్రిన్సిపాల్ ఈసారపు సురేందర్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. షార్ట్ టర్మ్ కోర్సులలో విద్యార్థులకు నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నామన్నారు. అర్హులైన అభ్యర్థులు సత్వరమే దరఖాస్తు చేసుకుని శిక్షణ తరగతులకు హాజరు కావచ్చని ట్రైనింగ్ ఆఫీసర్ విద్యాసాగర్‌రెడ్డి పేర్కొన్నారు.

రహదారి గుంతలమయం..

- నిత్యం వందలాది వాహనాల రాకపోకలు
- దారిపై ప్రమాదంగా కల్వర్టులు
- రహదారి విస్తరించాలని కోరుతున్న ప్రజలు



రహదారిపై ప్రమాదంగా ఉన్న కల్వర్టు



అధ్వానంగా తయారైన పేంచికల్‌పేట-గోదారిఖని రహదారి

కమాన్‌పూర్: ఆ రహదారిపై వెళ్లాలంటేనే వాహనదారులు జంకుతున్నారు. నిత్యం రహదారి పై వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. రహదారిపై గుంతలు పడడంతో గత్యంతరంలేక వాహనదారులు సుమారు ఐదు కిలోమీటర్ల మేర దూర ప్రయాణంతో గమ్యం చేరుకునే పరిస్థితి ఏర్పడుతుంది. రహదారి విస్తరించి డబుల్ రోడ్డుగా మార్చాలని ఎన్నోసార్లు ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని మండల ప్రజల నుంచి విమర్శలు వస్తున్నాయి.

కమాన్‌పూర్ మండల కేంద్రం నుంచి పేంచిల్‌పేట మీదుగా గోదావరిఖని వెళ్లే ప్రధాన రహదారి పేంచికల్‌పేట నుంచి గోదావరిఖని వెళ్లే కోల్ కారిడార్ రహదారి వరకు పూర్తి చెడిపోయి గుంతలమయంగా మారింది. సింగిల్ రోడ్డు కావడంతో గుంతలు పడిన రహదారి పై వాహనదారులు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కమాన్‌పూర్ మండల కేంద్రం నుంచి పేంచికల్‌పేట వరకు ఉన్న రహదారి మరమ్మతుల కోసం నిధులు మంజూరు కాగ రహదారిపై ప్యాచ్ వర్క్ పనులు మాత్రమే చేశారు.

ప్రమాదకరంగా కల్వర్టులు..

కమాన్‌పూర్ నుంచి గోదావరిఖని వెళ్లే ప్రధాన రహదారి పై కల్వర్టులు ప్రమాదకంగా ఉన్నాయి. వర్షాకాలంలో భారీ వర్షాలు పడితే వరదలకు కల్వర్టులపై వరదనీరు భారీ స్థాయిలో పోతుండంతో రహదారికి ఇరువైపులా రాకపోకలు నిలిచిపోతున్నాయి. దీంతో గత్యంతం లేక వాహనదారులు పోతనకాలనీ, జూలపల్లి గ్రామాల మీదుగా ఐదు కిలోమీటర్ల దూర ప్రయాణంతో కమాన్‌పూర్ మండల కేంద్రానికి చేరుకునే పరిస్థితులు నెలకొన్నాయి.

డబుల్ రోడ్డుకు మోక్షం కలిగేనా..?

కమాన్‌పూర్ నుంచి గోదావరిఖని వెళ్లే కోల్ కారిడార్ ప్రధాన రహదారి వరకు ఉన్న రహదారి డబుల్ రోడ్డుగా మార్చడానికి మోక్షమెప్పుడు కలుగుతుందోనని మండల ప్రజలు ఎదురుచూస్తున్నారు. సింగరేణి సంస్థ ప్రత్యేక నిధులు కేటాయించి మండల కేంద్రం నుంచి కోల్ కారిడార్ రహదారి వరకు డబుల్ రోడ్డుగా విస్తరించాలని కోరుతున్నారు.

హామీలు అమలు చేసే వరకు పోరాటం

- టీపీసీసీ సభ్యుడు, జెడ్పీటీసీ గంట రాములు యాదవ్

సుల్తానాబాద్: ఎన్నికల ముందు వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని టీపీసీసీ సభ్యుడు, జెడ్పీటీసీ గంట రాములు యాదవ్, మాజీ ఎంపీపీలు వేముల రామ్మూర్తి, సమిండ్ల శ్రీనివాసరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని యశోదన రహరి ఫంక్షన్ హాల్‌లో నిరుద్యోగ భృతి, రైతులకు రుణమాఫీ కోసం సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారితో దరఖాస్తులు రాయించి నేరుగా ముఖ్యమంత్రి కార్యాలయానికి పంపించే కార్యక్రమం చేపట్టామన్నారు. ఏప్రిల్ రెండో వారంలో కాంగ్రెస్ శాసనసభ పక్ష నేత భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర నియోజకవర్గంలో జరుగుతుందన్నారు.కార్యక్రమంలో ,వరికిళ్ల మొగిలి ,గ్రామ అధ్యక్షుడు ముంజల బాపు,పుల్ల నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

యాదవులకు గొర్రెలను పంపిణీ చేయాలి

ఓదెల:ప్రభుత్వం యాదవులకు గొర్రెలను పంపిణీ చేయాలని టీపీసీసీ సభ్యుడు, జెడ్పీటీసీ గంట రాములుయాదవ్ అన్నారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కునారపు రేణుక దేవి అధ్యక్షతన నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రెండో విడతలో డీడీలు తీసిన గొర్లకాపరులకు వెంటనే గొర్రెలను అందించాలని కోరారు. కార్యక్రమంలో హార్టీకల్చర్ జిల్లా అధికారి జగన్మోహన్‌రెడ్డి, ఎంపీడీవో జి సత్తయ్య, డాక్టర్లు కుమారస్వామి, మౌనిక పాల్గొన్నారు.

పూలే విగ్రహానికి స్థలం కేటాయించాలి



వినతి పత్రం అందజేస్తున్న బీఎస్పీ నాయకులు

సుల్తానాబాద్: పట్టణంలో మహాత్మా జ్యోతిబాపూలే విగ్రహం ఏర్పాటు కోసం స్థలాన్ని కేటాయించాలని బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు తోట వెంకటేశ్ పటేల్ మున్సిపల్ మేనేజర్ అలీముద్దీన్ కు వినతిపత్రం అందజేశారు. సావిత్రిబాయి పూలే విద్య నేర్పించి భారత దేశంలో మహిళా విద్యకు మార్గదర్శయులైన మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు తోట మధు పటేల్, మండల కో కన్వీనర్ కోల్లూరు నర్సయ్య మండల కోశాధికారి అల్లెపు చంద్రశేకర్ బిఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

కంటి పరీక్షలు చేయించుకోవాలి

జూలపల్లి: కంటివెలుగు వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్ సూచించారు. సోమవారం మండలంలోని నాగులపల్లెలో కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ఎంపీపీ రమాదేవితో కలిసి ప్రారంభించారు.కార్యక్రమంలో సర్పంచ్ వీరయ్య, మండల వైద్యాధికారి సంపత్‌రెడ్డి,ఎంపీవో కిరణ్,వైద్యులు,ఎఎన్ఎం రుక్మిణి,తదితరులు ఉన్నారు.

కంటివెలుగు శిబిరం సందర్శన

మంథని: పట్టణంలోని మున్సిపల్ గెస్ట్‌హౌస్‌లో నిర్వహిస్తున్న కంటివెలుగు శిబిరాన్ని సోమవారం స్థానిక తహసీల్దార్ బండి ప్రకాష్ సందర్శించారు. శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ వీకే.రవి, ఆర్‌ఐ రాజిరెడ్డి, నేత్ర వైద్య సహాయకుడు సతీష్, తదితరులు ఉన్నారు. అంతకు ముందు మంథనిలోని పలు పదో తరగతి పరీక్ష కేంద్రాలను తహసీల్దార్ పరిశీలించారు.

పాలకుర్తి:మండలంలోని జీడీనగర్‌లో సోమవారం కంటి వెలుగు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్తులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీవో షబ్బీర్‌పాషా, సర్పంచ్ సూర సమ్మయ్య, ఎంపీటీసీ బండారి శ్రీవాణి, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



కంటివెలుగు కేంద్రం ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

రామగిరి: కంటి వెలుగు కార్యక్రమాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ మ్యాదరవేణి శారద కోరారు. మండలంలోని పన్నూరులో సోమవారం కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. కంటి వెలుగు ఎంతో ఉపయుక్తంగా ఉంటుదన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ అల్లం పద్మ, వైస్ ఎంపీపీ శ్రీదేవి, ఎంపీటీసీ చిందం మహేష్, ఎంపీవో భాస్కర్, ఉప సర్పంచ్ దామెర శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి ఆకాష్, కంటి వెలుగు వైద్యాధికారి డాక్టర్ హిమబిందు, స్పింది పాల్గొన్నారు.

జీతాలు, పెన్షన్లు వెంటనే విడుదల చేయాలి

జ్యోతినగర్: ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు, విశ్రాంత ఉద్యోగుల పెన్షన్లు వెంటనే విడుదల చేయాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకుడు దుర్గం నగేశ్ సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ నెల ప్రారంభమై 10 రోజులు గడిచినా జీతాలు చెల్లించ లేదని మండిపడ్డారు. జీతాలు ఎప్పుడు జమ అవుతాయో తెలియని అయోమయం ఉపాధ్యాయుల్లో, విశ్రాంత ఉద్యోగుల్లో నెలకొందన్నారు. ఉద్యోగులు, టీచర్లు ఈఎంఐ కట్టడానికి ఖాతాలో డబ్బులు లేక జరిమానాతో కట్టాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యోగులకు ప్రతి నెల మొదటి తేదీనే వేతనాలు, పెన్షన్లు, నిర్ణీత గడువులోగా సప్లిమెంటరీ బిల్లులు విడుదల చేయాలని ఆయన కోరారు.

మదర్ థెరిస్సాలో టెక్నికల్ వర్క్‌షాప్

సుల్తానాబాద్:విద్యార్థుల్లో టెక్నికల్ నైపుణ్యత, అభివృద్ధికి వర్క్‌షాప్ దోహదపడుతుందని మదర్ థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాల చైర్మన్ నవీన్ అన్నారు. టాస్క్ ఆధ్వర్యంలో జావా ఫండమెంటల్‌పై నాలుగు రోజుల వర్క్‌షాప్‌ను సోమవారం ప్రారంభించారు. వర్క్‌షాప్ రిసోర్స్‌పర్సన్ ప్రణయ్ మాట్లాడుతూ కళాశాలలో అత్యాధునిక ల్యాబ్ సౌకర్యం కల్పించామని, విద్యార్థుల నైపుణ్యాన్ని మెరుగుపరుస్తున్నామని పేర్కొన్నారు. కళాశాల డైరెక్టర్ ఎడవల్లి నవత మాట్లాడుతూ ఏటా క్రమం తప్పకుండా టెక్నికల్, నాన్‌టెక్నికల్ వర్క్‌షాప్ నిర్వహిస్తూ విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రిన్సిపాల్ టి.శ్రీనివాస్ మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో వర్క్‌షాప్‌లు అత్యంత ఆవశ్యకమని, ఉద్యోగ సాధనలో ఎంతగానో దోహదం చేస్తాయని పేర్కొన్నారు. టాస్క్ టీంకు కళాశాల ప్లేస్‌మెంట్ అధికారి కె.వెంకటేశ్వర్లు ధన్యవాదాలు తెలిపారు. కళాశాల ఏఓ కె.నరేష్ కుమార్, అకౌంట్ అధికారి పి.పవన్ కుమార్ పాల్గొన్నారు.

చెక్కు అందజేత

గోదావరిఖని: ఆత్మహత్య చేసుకున్న ఆర్‌ఎఫ్‌సీఎల్ కార్మికుడు ముంజం హరీష్ కుటుంబానికి సోమవారం పరిహారం చెక్కు అందించారు. స్థానిక అంబేడ్కర్ పార్క్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్‌ఎఫ్‌సీఎల్ అఖిలపక్ష కమిటీ నాయకులు రూ.15లక్షల విలువైన చెక్కును అందించారు. గతంలో ఒప్పుకున్న ప్రకారం రూ.14 లక్షలు ఇప్పటికే అందించగా.. మిగిలిన మొత్తం రూ.15లక్షలు చెల్లించినట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో గుమ్మడి కుమారస్వామి, నరేశ్, చిలుక శంకర్, ఆర్‌ఎఫ్‌సీఎల్ బాధితుల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సామాన్య పరీక్షకు 7,924 మంది హాజరు

జ్యోతినగర్: పదో తరగతి సామాన్యశాస్త్రం పరీక్షకు జిల్లావ్యాప్తంగా 7,924 మంది విద్యార్థులు హాజరైనట్లు డీఈవో మాధవి తెలిపారు. 7,937 మందికి 7,924 మంది హాజరై 99.8 శాతం నమోదైనట్లు పేర్కొన్నారు. మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 17 పరీక్ష కేంద్రాలు, తాను ఏడు పరీక్ష కేంద్రాలను సందర్శించామని, ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని పేర్కొన్నారు.

పెన్షన్‌దారులకు నగదు రహిత చికిత్స అందించాలి

సుల్తానాబాద్: పెన్షనర్లందరికీ హెల్త్ కార్డుపై నగదు రహిత చికిత్స అందించాలని పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు జీవన్ రాజు, జిల్లా కార్యదర్శి రాజంరాజు అన్నారు. సోమవారం కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్ సంగీతకు వినతిపత్రం అందించారు. పాత పెన్షన్ స్కీం పునరుద్ధరించాలని, 65 ఏళ్లు నిండిన వారికి అదనపు పెన్షన్ ఇవ్వాలని కోరారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గడ్డాల శ్రీనివాస్, జిల్లా ట్రెజరర్ ఏ.చంద్రమౌళి అసోసియేట్ అధ్యక్షులు సి.సుధాకర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.మారుతీ రావు తదితరులు పాల్గొన్నారు.

కాల్వశ్రీరాంపూర్‌లో బలగం సినిమా ప్రదర్శన

కాల్వశ్రీరాంపూర్: మండల కేంద్రంలోని అంగడి బజారులో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి బలగం చిత్రాన్ని ప్రదర్శించారు. ప్రజలు ప్రజానిధులు కలిసి ఈ సినిమాను వీక్షించారు. సినిమా ప్రతి కుటుంబానికి దగ్గరగా ఉండి పల్లె వాతావరణంలో మట్టివాసనతో పెనవేసుకుని అందరిని కదిలించిందని సర్పంచ్ ఆడెపు శ్రీదేవి, వైస్ ఎంపీపీ శిరీష అన్నారు. కిష్టంపేట, పెగడపల్లి, మల్యాలలో బలగం సినిమా ప్రదర్శించారు.

ముస్లింలకు ఇఫ్తార్

కాల్వశ్రీరాంపూర్: పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని కాల్వశ్రీరాంపూర్‌లో రెడ్డి జేఏసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పులి ఇంద్రకరణ్ రెడ్డి సోమవారం ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. కార్యక్రమంలో మాదాసు సతీశ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

సీఎం, మంత్రి చిత్రపటాలకు క్షీరాభిషేకం

జూలపల్లి: హైదరాబాద్‌లో బీఆర్ అంబేడ్కర్ 125 అడుగుల విగ్రహన్ని ఈ నెల 14న ప్రారంభించేందుకు ముహూర్తం ఖరారు చేయడంతో కేసీఆర్ సేవా దళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జెడ్పీటీసీ బొద్దుల లక్ష్మణ్ సీఎం కేసీఆర్, మంత్రి కొప్పుల ఈశ్వర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాజధానిలో డా.బీఆర్ అంబేడ్కర్ అతిపెద్ద విగ్రహన్ని ఏర్పాటు చేసి ప్రారంభిస్తున్న సీఎం కేసీఆర్‌కు, మంత్రి కొప్పుల ఈశ్వర్ కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కొంజెర్ల వెంకటయ్య, తెలంగాణ మాల మహనాడు నాయకుడు నల్లాల కనక రాజు,సేవాదళం జిల్లా అధ్యక్షుడు దండె వెంకటేశం,మండల అధ్యక్షుడు శ్రీనివాస్,సర్పంచులు తిరుపతి, ఎల్లయ్య,నాయకులు ఎదుల్ల కనుకయ్య, అడప లక్ష్మన్,బీరయ్య, నిట్టు కొమురయ్య,అలువాల తిరుపత్, జెట్టీ సతీశ్, సంపత్,రాజలింగం సేట్,తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న జెడ్పీటీసీ నారాయణ

రామగుండం: రాష్ట్ర ప్రభుత్వం గొల్ల, కుర్మల సంక్షేమానికి పాటుపడుతుందని, గొర్రెల పంపిణీని అర్హులైన వారు సద్వినియోగం చేసుకోవాలని అంతర్గాం జెడ్పీటీసీ ఆముల నారాయణ కోరారు. మండల కేంద్రంలోని రైతు భవన్‌లో సోమవారం మండల పశువైద్యశాఖ ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు చెందిన గొల్ల, కుర్మలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు.సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, ఎంపీడీవో యాదగిరి, మండల వెటర్నరీ డాక్టర్ శ్రవణ్‌కుమార్, ఎంపీవో మోతె సమ్మిరెడ్డి తదితరులున్నారు.

రామగిరి:ముత్తారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం రెండో విడత గొర్రెల పంపిణీపై పెంపకందారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కలికోట శ్రీనివాస్, మండల ప్రత్యేక అధికారి ప్రవీణ్ రెడ్డి, వెటర్నరీ డాక్టర్ అజయ్ కుమార్ గొర్రెల పెంపకందారులు పాల్గొన్నారు.

కమాన్‌పూర్: మండలంలోని గొర్రెల పెంపకం దారులకు రెండు విడత గొర్రెల పంపిణీ చేపడతామని మండల ప్రత్యేక అధికారి రవూఫ్‌ఖాన్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం రెండో విడత గొర్రెల పంపిణీ పై గొర్రెల పెంపకందారులతో అవగహన సదస్సు ఏర్పాటు చేసి మాట్లాడారు. రెండో విడతలో 367 యూనిట్లను పంపిణీ చేస్తామని తెలిపారు. సమావేశంలో ఎంపీపీ రాసకొండ లక్ష్మి, ఎంపీడీవో విజయ్‌కుమార్, తహసీల్దార్ దత్తు ప్రసాదరావు, పశువైద్యాధికారి మహేందర్‌లు పాల్గొన్నారు.

ధర్మారం: రెండో విడత గొర్రెల పంపిణీ పై సోమవారం ధర్మారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు నిర్వహించిన సమావేశం ఆలస్యంగా నిర్వహించారని ఆరోపిస్తూ గొర్రె కాపరుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో అధికారులు తిరిగి గ్రామాలలో సదస్సులను ఏర్పాటుచేస్తామని చెప్పటంతో వివాదం సద్దుమణిగింది.

కేసీఆర్ సంక్షేమ పథకాలు దేశంలో నంబర్‌వన్



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటరెడ్డి

ఓదెల: తెలంగాణ సంక్షేమ పథకాలు దేశంలో నంబర్‌వన్‌గా నిలిచాయని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మండలంలోని మడక, పొత్కపల్లి గ్రామాల్లో సోమవారం బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో పెరుగుతున్న బీఆర్‌ఎస్ ఆదరణను చూసి పార్టీలో చాల మంది చేరుతున్నారన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనుల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఈ సందర్భంగా నాయకులు వెంకటరెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పొత్కపల్లి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, రైతుసమన్వయ సమితి మండల చైర్మన్ కావటి రాజు, టీఆర్‌ఎస్వీ మండల అధ్యక్షుడు మ్యాడగొని శ్రీకాంత్‌గౌడ్, సర్పంచ్ ఆళ్ల రాజిరెడ్డి, ఆకుల మహేందర్ నాయకులు పాల్గొన్నారు.

సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

సుల్తానాబాద్: నవ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని లయన్స్ మల్టిపుల్ చైర్మన్ విద్యాసాగర్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని ట్రినిటీ డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలల్లో రెండు రోజుల వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ గవర్నర్ అనువల రాజిరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమవుతుందని, చాలా చక్కటి విలువలతో కూడిన విద్యకు దోహదపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మి మూర్తి,కోదండరాములు, డాక్టరుల విజయ, వెంకటేశ్వరరావు డాక్టర్ టి శ్రీనివాస్, బిక్షపతి, అనిల్, అతిక్ బాయ్, పిట్టా వెంకటేష్, ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సాల్ డాక్టర్ మణి గణేశ్ పాల్గొన్నారు

తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు ‘మిషన్ వాత్సల్య’

సుల్తానాబాద్: కోవిడ్‌తో తల్లిదండ్రులను కోల్పోయిన వారి నుంచి మాత్రమే మిషన్ వాత్సల్య పథకంలో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి రవూఫ్ ఖాన్ తెలిపారు. ఇతరుల దరఖాస్తులను ప్రస్తుతం స్వీకరించడం లేదని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతానికి కోవిడ్‌తో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు మాత్రమే మిషన్ వాత్సల్య పథకం ప్రభుత్వం తరపున నెలకు రూ.4 వేలు అందిస్తామని, ఇటువంటి పిల్లలు ఉంటే సీడీపీవోకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర కేటగిరీలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించడం లేదని తెలిపారు. వితంతువు, విడాకులు తీసుకున్న, కుటుంబం వదిలివేసిన తల్లి యొక్క పిల్లలకు సంబంధించి మిషన్ వాత్సల్య మార్గదర్శకాలు వచ్చిన తర్వాత తదుపరి దరఖాస్తులు సమర్పించాలని తెలిపారు.

నేడు ఏఎల్పీలో గేట్ మీటింగ్

రామగిరి: సింగరేణి సంస్థ ఏపీఏ పరిధిలోని ఏఎల్పీ(అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్)లో నేడు గేట్ మీటింగ్ నిర్వహించనున్నట్లు గుర్తింపు కార్మిక సంఘం టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు గౌతం శంకరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటలకు నిర్వహించనున్న గేట్ మీటింగ్‌కు యూనియన్ అధ్యక్షుడు బి.వెంకట్రావ్ హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమానికి టీబీజీకేఎస్ నాయకులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ప్రతిభకు పురస్కారం

మంథని: తిరుపతిలోని ఇంద్రాణి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఈ నెల 9,10 తేదీల్లో జరిగిన ప్రపంచ తెలుగు బ్రహ్మోత్సాల్లో ప్రతిభ కనబర్చిన మంథని మండలం కన్నాల గ్రామానికి చెందిన కళాకారుడు లక్ష్మణ్‌కు పురస్కారం లభించింది. లక్ష్మణ్‌కు తెలంగాణ రాష్ట్ర కవులు, కళాకారుల సంఘం అధ్యక్షురాలు కట్ల బాగ్యలక్ష్మి అవార్డును అందజేశారు. అవార్డు రావడం పట్ల జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ గుడిసె గట్టయ్య అభినందించారు.

కుక్కల బెడద నుంచి కాపాడండి

సుల్తానాబాద్: గ్రామాలలో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉందని, ప్రజలను వాటి నుంచి రక్షించాలని ఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బాలసాని లెనిన్ అన్నారు. సోమవారం పెద్దపల్లి ఎంపీడీవో కు వినతిపత్రం అందజేశారు. వీధి కుక్కల దాడిలో చిన్న పిల్లలు ప్రభుత్వ అధికారులు రైతులు యువకులు తీవ్రంగా గాయపడుతున్నారని వేసవి సెలవులు త్వరలో వస్తున్నందున కుక్కల బెడద లేకుండా చూడాలని కోరారు.

సమాచారం

బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా రాజయ్య

రామగిరి: మండలంలోని జల్లారం గ్రామానికి చెందిన జంగేటి రాజయ్యను తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా నియమిస్తూ తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతు నరేందర్ గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లం లింగమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ నియోజకవర్గ, మండల కమి టీలను నియమించి బీసీల సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామని తెలిపారు. తన నియామకానికి సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా లింగయ్య

రామగిరి: మండలంలోని నాగేపల్లి మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా నాడెం లింగయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం నిర్వహించిన సంఘం సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా తోట రాజయ్య, ఉపాధ్యక్షుడిగా నాడెం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా బాధ్రపు స్వామి, కార్యదర్శిగా ముప్పిడి నాగేశ్, కోశాధికారిగా దుద్దిళ్ల రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మున్నూరు కాపులు రాజకీయంగా, విద్యారంగంలో, ఆర్థికపరంగా ఎదగాలని, మున్నూరు కాపుల అభివృద్ధికి సహకరించుకోవాలని సూచించారు.

విఘ్నేశ్వర ఆటో యూనియన్ అధ్యక్షుడిగా రాజ్‌కుమార్

రామగిరి:మండలంలోని నాగేపల్లి విఘ్నేశ్వర ఆటో యూనియన్ అధ్యక్షుడిగా సట్ల రాజ్‌కుమార్ సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. గౌరవ అధ్యక్షుడిగా పూదరి సత్యనారాయణగౌడ్, ఉపాధ్యక్షులుగా కన్నూరి దుర్గయ్య, నాడెం కుమార్, ప్రధానకార్యదర్శిగా ఎర్రం శంకర్, సహాయ కార్యదర్శిగా నాడెం ఓదెలు, కోశాధికారిగా పొన్నం శ్రీనివాస్, ముఖ్య సలహాదారులుగా కొండవేన ఓదెలు, పాశం కొంరయ్య, కార్యవర్గ సభ్యులుగా పలువురిని ఎన్నుకున్నారు. నూతన కమిటీని గౌరవ అధ్యక్షుడు పూదరి సత్యనారాయణ అభినందించారు.